## పాఠము — 4: సంఘములో పాపము

### A. లైంగిక దుర్నీతియొక్క పాపము

1. కొరింథు సంఘములో ఎటువంటి లైంగిక దుర్నీతి జరుగుచుండెను? **1 కొరింథీయులకు 5:1**
2. కొరింథు సంఘ సభ్యుల ప్రతిస్పందనను గూర్చి అపొస్తలుడైన పౌలు ఎందుకు అంతగా చింతించెను? 1 కొరింథీయులకు 5:2, 6,
3. తమ మధ్య ఇంతటి లైంగిక దుర్నీతి జరుగుచుండగా, కొరింథు సంఘ సభ్యులు దుఃఖించుటకు బదులుగా ఎందుకు గర్వించుచుండిరని మీరు భావించుచున్నారు?
4. లైంగిక దుర్నీతిని సహించుటకైనను, సమర్థించుటకైనను బదులుగా, కొరింథులోని క్రైస్తవులకు పౌలు ఏ ఉపదేశమిచ్చెను? **1 కొరింథీయులకు 6:18** (1 థెస్సలొనీకయులకు 4:1—8 కూడా చూడండి.)
5. లైంగిక దుర్నీతిలో నడుచువారి విషయమై సంఘము ఎట్లు ప్రవర్తించవలెనని పౌలు ఉపదేశించిన విషయమై మీ అభిప్రాయమేమి? **1 కొరింథీయులకు 5:2, 5, 9, 11, 13**
6. ఏ విధమైన లైంగిక దుర్నీతియైనను అందులో పాల్గొనువారికిని, క్రీస్తు సంఘమంతటికిని ఎందుకు హానికరమైనది?1 కొరింథీయులకు 6:15—17
7. మనము లైంగిక దుర్నీతికి దూరముగా పారిపోవలెనని వాక్యము చెప్పుచున్నది. అట్టి సమయమున మనము ఎవరి యొద్దకు పరుగెత్తవలెను?1 కొరింథీయులకు 6:18—20; ఆదికాండము 39:7—12; యాకోబు 4:7—8.
8. లైంగిక దుర్నీతిలో పడిపోయిన వారికి పౌలు ఏ నిరీక్షణ సందేశమును ఇచ్చెను? **1 కొరింథీయులకు 6:9—11**

### B. సంఘ సభ్యుల మధ్య కలిగే వివాదముల పరిష్కారము

1. కొరింథు సంఘ సభ్యులు తమ మధ్యనున్న వివాదములను సాధారణముగా ఎట్లు పరిష్కరించుకొనుచుండిరి? **1 కొరింథీయులకు 6:1, 5—6**
2. మన మధ్యనున్న వివాదములను **మత్తయి 18:15—17**లో ప్రభువైన యేసు క్రీస్తు బోధించిన విధానము ప్రకారము పరిష్కరించుకొనుట ఎందుకు శ్రేష్ఠమైనది?
3. మీ జీవితములో దేవుడు ఒక వివాదమును పరిష్కరించుటకు మీకు సహాయపడిన అనుభవమును పంచుకొనుడి.
4. ఏ సందర్భములలో ప్రభుత్వ అధికారులను (పోలీసులు, మేజిస్ట్రేట్‌లు, న్యాయాధిపతులు) ఆశ్రయించుట అవసరమగును?

### C. క్రైస్తవ వివాహము మరియు అవివాహిత జీవితము

1. ఆరోగ్యకరమైన క్రైస్తవ వివాహము లైంగిక దుర్నీతికి వ్యతిరేకముగా ఎట్లు రక్షణగా నిలుచును? **1 కొరింథీయులకు 7:1—5**
2. అవివాహితులైన క్రైస్తవులకు పౌలు ఏ ఉపదేశమిచ్చెను? **1 కొరింథీయులకు 7:7—9**
3. వివాహితులైన వారికి పౌలు ఏ ఉపదేశమిచ్చెను? **1 కొరింథీయులకు 7:10—16**
4. మనందరికిని ప్రయోజనకరమైన ఉపదేశము ఏది? **1 కొరింథీయులకు 7:17**
5. నేటి అధ్యయనమునుండి, మీరు వివాహితులై యుండినను, అవివాహితులై యుండినను, క్రైస్తవ వివాహము మరియు కుటుంబ జీవితము విషయమై నేర్చుకొనిన ముఖ్యమైన పాఠములు ఏమిటి?